తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ సోమవారం 29-4-2024 పేజీల్-12

## ఆరు గ్యారెంటీలు, 2 లక్షల రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తా

### కాంగ్రెస్ వాళ్లు అరచేతిలో వైకుంఠం చూపించి గెలిచారు

### మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు



మెదక్ జిల్లా చిన్నశంకరంపేటలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఆర్ బస్సు యాత్రతో కాంగ్రెస్ వాళ్లు గజగజ వణుకుతున్నారని అన్నారు. ఢిల్లీకి వెళ్లి మోడీతో రేవంత్ రెడ్డి ములాఖత్ అయ్యాడని తెలిపారు. నాలుగున్నర నెలల కాంగ్రెస్

మిగతా 2లో..



# హైదరాబాద్‌ను యూటీ చేసే కుట్ర!



### తెలంగాణకు రాజధాని లేకుండా చేస్తరు

### రాముడు అందరివాడు.. మనమూ జైశ్రీరాం అందాం

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు

పార్లమెంట్‌లో బీఆర్ఎస్‌కు బలమైన ప్రాతినిధ్యం లేకుంటే బీజేపీ, కాంగ్రెస్ వంటి జాతీయ పార్టీలు హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటిస్తాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం వేములవాడ, మానకొండూర్, కరీంనగర్ నియోజకవర్గాల్లో బూత్ స్థాయి కార్యకర్తల సమావేశాల్లో, చొప్పదండిలో రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా చోట్ల ప్రసంగించారు. పార్లమెంట్‌లో బీఆర్ఎస్ ఎందుకు ఉండాలనే దానిపై స్పష్టత ఇచ్చారు. వచ్చే జూన్ 2 నాటికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేండ్లు నిండుతాయని, అప్పటి వరకు హైదరాబాద్ ఉమ్మడి రాజధాని గడువు తీరుతుందని గుర్తుచేశారు. హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతం చేయటానికి కుట్రలు జరుగుతున్నాయని హెచ్చరించారు. అలా జరగొద్దు అనుకుంటే.. బీఆర్ఎస్‌కు పార్లమెంట్‌లో గట్టి బలం ఉండాలని కేటీఆర్ స్పష్టం చేశారు. అంతేకాకుండా ఓట్ల కోసం మన అవసరాలు తీరకుండానే గోదావరి జలాలను తమిళనాడు, కర్ణాటకకు తరలించేలా కావేరి నదితో అనుసంధానం చేయాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని ఆరోపించారు. తెలంగాణలో ఒక్క ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదా ఇవ్వని బీజేపీ.. తెలంగాణను ఎండబెట్టి ఇతర రాష్ట్రాలకు తీసుకెళ్లాలని చూస్తున్నదని చెప్పారు. 2026లో కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్,

మిగతా 2లో..

## దంచికొడుతున్న ఎండలు..

### అత్యధికంగా నల్లగొండ జిల్లాలో 45.4 డిగ్రీలు..!

తెలంగాణవ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం నుంచే భానుడు నిప్పులు కురిపిస్తున్నాడు. మధ్యాహ్నానికే ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలను దాటుతున్నాయి. ఎండలతో జనం జంకుతున్నారు. మరో వైపు రాగల ఐదు- రోజుల్లోనూ వేడి, తేమ వాతావరణ



పరిస్థితులు ఉంటాయని.. అదే సమయంలో వడగాలులు వీస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. తెలంగాణలోని చాలా జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకుపైగానే నమోదయ్యాయి. ఆదివారం నల్గొండ జిల్లా మాడుగులపల్లిలో అత్యధికంగా 45.4 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైందని టీఎస్‌డీపీఎస్ తెలిపింది. ఆ తర్వాత అశ్వాపురం (కొత్తగూడెం) 45.3, మంగపేట (ములుగు) 45.3, తిమ్మాపూర్ (నల్గొండ) 45.2, కొత్తపల్లి గోరి (భూపాలపల్లి) 45.2, ధర్మవరం (ములుగు) 45.2, ఇబ్రహీంపేట (నల్గొండ) 45.1, అలుబాక-జెడ్ (ములుగు) 45.1, పాన్గల్ (వనపర్తి) 45.1, మాటూర్ (నల్గొండ) 45.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు వాతావరణ శాఖ విభాగం వివరించింది. సోమవారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాలలో వడగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది.

## ఆరు గ్యారెంటీలు, 2 లక్షల రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తా

మొదటిపేజీ తరువాయి..

పాలనలో తిట్లు లేకపోతే దేవుని మీద ఒట్లు అని అన్నారు. ఆరు గ్యారెంటీలు, 2 లక్షల రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తా అని తాను చెప్పానని.. అమరవీరుల స్తూపం దగ్గరికి రమ్మంటే తోక ముడిచి రేవంత్ రాలేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పై కోపంతో బీజేపీకి ఓటేస్తే పెనం నుంచి పొయ్యిలో పడ్డ పరిస్థితి అవుతుందని విమర్శించారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ వాళ్లు అరచేతిలో వైకుంఠం చూపించి గెలిచారని వ్యాఖ్యానించారు. మరోవైపు.. బీజేపీ అభ్యర్థి రఘునందన్ కి నమ్మి ఓటేస్తే నీళ్లు లేని బావిలో దూకినట్టేనని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ వాళ్లు గ్రామాల్లో ప్రచారానికి వస్తే తరిమికొట్టండని సూచించారు.వడ్లలో తరుగు పెట్టిన కాంగ్రెస్ పార్టీకి ఓట్లలో తరుగు పెట్టాలన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు బావి దగ్గర 24 గంటల కరెంట్ వస్తే, కాంగ్రెస్ వచ్చాక 14 గంటలు వస్తుందని హరీష్ రావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో మోటార్లు కాలిపోతున్నాయన్నారు. పదేళ్లు ఢిల్లీలో ఉన్న బీజేపీ తెలంగాణకి ఏం చేసిందని ప్రశ్నించారు. బీజేపీ హయాంలో గ్యాస్, పెట్రోల్ ధరలు పెరిగాయని ఆరోపించారు.4 వేల పెన్షన్ వచ్చినోళ్లు కాంగ్రెస్ పార్టీకి ఓటేయండి.. రానోళ్లు బీఆర్ఎస్ కి ఓటెయ్యండని అన్నారు. మహాలక్ష్మి పథకం అని మహిళల్ని మోసం చేశారని హరీష్ రావు పేర్కొన్నారు.



# హైదరాబాద్‌ను యూటీ చేసే కుట్ర!



మొదటిపేజీ తరువాయి..

అసెంబ్లీ సీట్లను పునర్విభజన చేస్తుందని, కొన్ని కొత్త నియోజకవర్గాలను ఏర్పాటు చేస్తారని, ఆ సమయంలో ఉత్తరాది రాష్ట్రాల్లో జనాభా ఎక్కువ, దక్షిణాది రాష్ట్రాల్లో తక్కువని చెప్పి దక్షిణాదికి తక్కువ నియోజకవర్గాలు ఏర్పాటు చేసే ప్రమాదం ఉన్నదని, అందుకే పార్లమెంట్‌లో కొట్లాడేందుకు బీఆర్ఎస్ ఎంపీలు ఉండాలని తెలిపారు. తమకు మూడింట రెండో వంతు మెజార్టీ ఇస్తే ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లు తొలగిస్తామని బీజేపీ నాయకులు మాట్లాడుతున్నారని, రాజ్యాంగాన్ని మార్చేస్తామని చెప్తున్నారని, రాజ్యాంగాన్ని కాపాడేందుకు బీఆర్ఎస్ ఎంపీలు ఉండాలని వెల్లడించారు. బీజేపీకి ఓటు వేస్తే వ్యవసాయ బావుల కాడ మోటర్లకు మీటర్లు పెట్టుడు పక్కా అని తెలిపారు. కేసీఆర్ ఉన్నన్ని రోజులు ఆపారని, రేవంత్‌రెడ్డికి అంత దమ్ము లేదని స్పష్టం చేశారు. ఆయన మీద కేసులు ఉన్నాయని, మోదీ బెదిరిస్తే భయపడతాడని ఎద్దేవా చేశారు. మనం సైతం జై శ్రీరామ్ అందామని.. శ్రీరామచంద్రుడు అందరివాడని.. బీజేపీ ఎమ్మెల్యేనో, ఎంపీనో కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు.

రాజన్న సిరిసిల్ల వేములవాడ నియోజకవర్గం బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి రాజధాని, కేంద్ర పాలిత ప్రాంతం, డీలిమిటేషన్‌లో అన్యాయం జరగవద్దు అంటే అడ్డుకునే శక్తి కేవలం గులాబీ కండువాకే ఉందన్నారు. 2014లో బడే భాయ్.. 2024లో చోటా భాయ్ మోసం చేశారన్నారు. రూ.30లక్షల కోట్లు రోడ్ సెస్ పేరిట వసూలు చేసి అందులో సగం సొమ్ముతో అంబానీ లాంటి వాళ్లకు రుణమాఫీ చేశారని ఆరోపించారు.

తెలంగాణ పుట్టుకను అవమానించిన వ్యక్తి మోదీ అని మండిపడ్డారు. పదేళ్లలో ప్రజలను మోసం చేసినవాడు నరేంద్ర మోదీ అని.. మనల్ని ప్రజలు ఓడించలేదు.. మనల్ని మనమే ఓడించుకున్నామన్నారు. కరీంనగర్ జిల్లాకు ఏం చేశారో చర్చకు సిద్ధమా బండి సంజయ్ సవాల్ విసిరారు. కరీంనగర్‌లో బీజేపీ-బీఆర్ఎస్ మధ్య పోటీ అన్నారు. పోటీలో కాంగ్రెస్ లేదన్నారు. కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి ముక్కు మొహం తెలియని వారిని తీసుకువచ్చి నిలబెట్టారని విమర్శించారు. కరీంనగర్ పార్లమెంట్‌కు జీవన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి పోటీ చేయాలని ఉండేదని.. రేవంత్ రెడ్డి, బండి సంజయ్ మ్యాచ్ ఫిక్సింగ్‌లో కరీంనగర్‌కు డమ్మీ అభ్యర్థిని నిలబెట్టారని ఆరోపించారు. కాంగ్రెస్ అభ్యర్థికి కండువా లేకుండా తిప్పాపూర్ బస్టాండ్‌లో నిలబెడితే ఆ పార్టీ కార్యకర్తలు కూడా గుర్తించరన్నారు. 12 ఎంపీ సీట్లు బీఆర్ఎస్‌కి వస్తే రాష్ట్ర రాజకీయాలను శాసించే రోజు సంవత్సరంలోపు వస్తుందన్నారు. వరి పంటకు ఇస్తానన్న రూ.500 రూపాయల బోనస్ బోగస్ అయ్యిందని.. ఆరు హామీలు అమలుకావడం లేదన్నారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత ఉచిత బస్సు ఉచిత విద్యుత్ పథకాలు కూడా మాయం అవుతాయని.. 70ఏళ్ల వయసులో తుంటి విరిగినా కేసీఆర్ బస్సు యాత్ర పేరిట జనంలో తిరుగుతున్నారన్నారు. తల్లిలాంటి పార్టీకి కష్టం వచ్చినప్పుడు పంచాయతీలు పక్కన బెట్టి ఎండను లెక్క చేయకుండా ముందుకు రావాలన్నారు. రోజులో ఉదయం గంట, సాయంత్రం గంట కష్టపడితే విజయం మనదేనన్నారు. ఫొటోలు దిగి వాట్సాప్‌లో పెట్టడం కాదని.. అన్నీ అడగాలి.. అధికార పార్టీకి తొత్తులుగా మారిన అధికారులు, తోకాడిస్తున్న పోలీసులు మళ్లీ మన మాట వినాలంటే మనకు 10-12 సీట్లు రావాలన్నారు. సంవత్సరంలోగా మళ్లీ కేసీఆర్ రాష్ట్రాన్ని శాసించే రోజు రావాలంటే.. మన గెలుపే సమాధానం కావాలన్నారు. పంచాయతీలు, పగలు పక్కనపెట్టి.. అందరూ కేసీఆర్ మనుషులేనన్నారు.

# ప్రచారంలో కారు జోరు..

## గెలుపు లక్ష్యంగా అప్రమత్తం అయిన నేతలు

## రైతులే ఎజెండగా ప్రణాళికా బద్ధంగా ప్రచారం

నిజామాబాద్,ఏప్రిల్28: లోక్‌సభ ఎన్నికల్లో సత్తా చాటేందుకు బీఆర్ఎస్ ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నది. అసెంబ్లీలో ఓటమితో ఇప్పుడు పార్లమెంటు ఎన్నికల్లో సత్తా చాటాలని చూస్తోంది. నిజామాబాద్, జహీరాబాద్ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా ప్రచార పర్వంలో దూసుకెళ్తున్నది. పార్టీ అభ్యర్థులు బాజిరెడ్డి గోవర్ధన్, గాలి అనిల్ కుమార్ క్షేత్ర స్థాయి-లో విస్తృతంగా పర్యటిస్తున్నారు. కార్యకర్తలతో పాటు ప్రజలను కలుస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. నిజామాబాద్‌లో మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు జీవన్‌రెడ్డి, బిగాల గణెశిశ్‌గుప్తా, పార్టీ ముఖ్య నేతలు ప్రచార బాధ్యతలు చేపట్టారు. అటు జహీరాబాద్ లోక్‌సభ పరిధిలో మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే, జాజాల సురేందర్, గంప గోవర్ధన్ తదితరులు పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తూ పకడ్బందీగా ప్రచారం చేస్తున్నారు. మ-రోవైపు, ప్రత్యర్థి పార్టీల ప్రచారానికి దీటుగా ప్రచారం చేస్తున్నా బీజేపీ అభ్యర్థి, సిట్టింగ్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌పై విమర్శలు ఐదు రోజుల్లో పసుపుబోర్డు తెస్తానని బాండు రాసిచ్చి ఐదేండ్ల పాటు మోసం చేశారన్న ఆగ్రహం రైతుల్లో వ్యక్తమవుతున్నది. ఇక జగిత్యాల జిల్లాకు చెందిన కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డికి నిజామాబాద్ జిల్లా నాయకుల నుంచి పూర్తి స్థాయి సహకారం అందడం లేదని పార్టీ వర్గాలే పేర్కొంటున్నాయి. అందుకే ప్రచారం ముమ్మరం చేయలేక పోతున్నారనే వాదన వినిపిస్తున్నది. బిఆర్ఎస్ అధికారంలో ఉండగా కేసీఆర్ నిర్మించిన ప్రాజెక్టులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో



రైతు ఆత్మహత్యలు లేని రాష్ట్రంగా తెలంగాణ అవతరించిందని ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. అయితే రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందన్నారు. తెలంగాణ దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా మారిందని అన్నారు. ఇది గమనించి తమ పీఠాలకు ఎసరు వస్తుందనే కాంగ్రెస్, బిజెపిల నేతలు ఇష్టం వచ్చినట్లుగా హామీలు ఇచ్చి మాట్లాడుతున్నారని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు వీరికి గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పూర్తి ఆధిపత్యంలోకి వస్తుందని అన్నారు. తెలంగాణలో పదేళ్ల నాటికి, నేడు ఉన్న పరిస్థితులను ప్రజలు గమనించాలన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కేసీఆర్ వెంట ప్రజలు నిలువాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరిగిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలు కళ్లముందు కనిపిస్తున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే అంధకారం అవుతుందని నాటి పాలకులు చెప్పారని గుర్తు చేశారు. వ్యవసాయానికి ఉచితంగా 24గంటలపాటు విద్యుత్ ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కేసీఆర్ కాళేశ్వరం నిర్మించి లక్షలాది ఎకరాలకు సాగునీరు అందిస్తే ఇప్పుడు దానిని పడావు పెట్టారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అరచేతిలో వైకుంఠం చూపుతోందన్నారు. గతంలో కాంగ్రెస్ చేయలేని అభివృద్ధి ఇప్పుడు ఎట్ల చేస్తదో ప్రజలు ప్రశ్నించాలన్నారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తున్న బీఆర్ఎస్ కు అండగా ఉండాలన్నారు.

# వీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులుగా కాళ్ల జంగయ్య

- దివ్యాంగుల సేవలకై నిరంతరం అండగా ఉంటా
- వెల్లువెత్తుతున్న పలువురు అభినందనలు



**యాచారం, ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి):** వికలాంగుల హక్కుల పోరాట సమితి (విహెచ్‌పిఎస్) రాష్ట్ర అధ్యక్షులుగా మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామానికి చెందిన కాళ్ల జంగయ్య ఏకగ్రీవంగా నియమితులయ్యారు. ఈ మేరకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ తనకు శనివారం రాత్రి ఉస్మానియా యూనివర్సిటీ టెక్నాలజీ ఆడిటోరియంలో తనను అధ్యక్షులుగా నియమిస్తూ నియామక ఉత్తర్వులను జారీ చేసినట్లు జంగయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం యాచారంలో జంగయ్య మాట్లాడుతూ.. విహెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో దివ్యాంగులందరినీ కూడగట్టుకొని దివ్యాంగుల సమస్యలను తీర్చాలని ప్రభుత్వాలతో ఎన్నో సుదీర్ఘ పోరాటాలు చేశామని తద్వారా వికలాంగులకు సమాజంలో మంచి గుర్తింపు గౌరవం తీసుకొచ్చిన ఘనత వికలాంగుల హక్కుల పోరాట సమితిదే అన్నారు. దాదాపు 20 ఏళ్లుగా గ్రామ, మండల, జిల్లా స్థాయిలో వికలాంగుల హక్కుల కోసం నిరంతరం పనిచేసిన తనను గుర్తించి తన సేవల్ని జిల్లాకు మాత్రమే పరిమితం అవ్వకుండా రాష్ట్రవ్యాప్తంగా సేవలందించేందుక అవకాశం కల్పించారని ఈ మేరకు మందకృష్ణ మాదిగకు, ఏ హెచ్ పి ఎస్ జాతీయ కమిటీకి జంగయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలు నెరవేర్చడంతో పాటు దివ్యాంగులందరికీ నిరంతరం అండగా ఉంటూ సేవలందిస్తానని పేర్కొన్నారు. జంగయ్యకు పలువురి అభినందనలు వెలువెత్తుతున్నాయి.

# భక్తి భావంతోనే శాంతియుత సమాజం

- టిపిసిసి సభ్యులు, మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి
- వైభవంగా కంఠమహేశ్వర స్వామి పండుగ



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి):** భక్తి భావం అలవర్చుకోవడం వల్లే శాంతియుత సమాజం నెలకొంటుందని టిపిసిసి సభ్యులు, ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి అన్నారు. ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని మంగళపల్లి పటేల్ గూడలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించిన శ్రీ కంఠమహేశ్వర స్వామి పండుగ ఉత్సవాల్లో మర్రి నిరంజన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ..అందరూ బాగుండాలని కోరుతూ గ్రామ దేవతల పండుగలను ప్రశాంత వాతావరణంలో సామూహికంగా జరుపుకోవడం సంతోషించదగ్గ విషయమన్నారు. స్వామివారి చల్లని దీవెనలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో అష్టైశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. ఉత్సవ నిర్వాహకులు మర్రి నిరంజన్ రెడ్డిని సన్మానించి ఉత్సవాల జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కామన్న యాదగిరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీపతి గౌడ్, మాజీ జెడ్పిటిసి పొట్టి ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌని బాలరాజ్ గౌడ్ ఇతర నాయకులతోపాటు ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సాహస బాలుడు సాయిచరణ్‌ను

# అభినందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**నందిగామ, ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం నందిగామ మండల కేంద్రంలోని అలైన్ ఫార్మసీ కంపెనీలో ఈనెల 26న భారీ అగ్నిప్రమాదం జరిగింది. అలైన్ ఫార్మసీ కంపెనీలో ప్రమాదవశాత్తు ఒక్క సారిగా మంటలు చెలరేగాయి ఇది గమనించిన నందిగామ మండల కేంద్రానికి చెందిన సాయి చరణ్ అగ్ని ప్రమాదం నుంచి ఆరుగురిని కాపాడాడు. ఆదివారం షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో సాయిచరణ్, తల్లిదండ్రులను సీఎం రేవంత్ రెడ్డి దగ్గరికి తీసుకెళ్లాడు. సీఎం రేవంత్ రెడ్డి సాహస బాలుడుని అభినందించి శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

# గాంధీభవన్లో మీడియా సమావేశంలో కెసిఆర్ పై ఫైర్ అయిన జగ్గారెడ్డి

అబద్దాల ప్రొఫెసర్ కెసిఆర్ కల్వకుంట్ల పేరు తీసేసి అబద్ధాలు కేసీఆర్ అని పేరు పెట్టాలి




**ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి ప్రతినిధి),** పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కామెంట్స్ గాంధీభవన్లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ కెసిఆర్ పై కామెంట్స్ చేశారుఅబద్దాల ప్రొఫెసర్ కెసిఆర్. కల్వకుంట్ల పేరు తీసేసి అబద్దాల కెసిఆర్ అని పెట్టాలి. కెసిఆర్ బాధ కరెంట్ గురుంచి కాదు పొలిటికల్ పవర్ లేదనిమాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ నివాసంలో కెసిఆర్ భోజనం చేసేటపుడు మూడు సార్లు కరెంట్ పోయింది అంటే ఎవరు నమ్మరు రాష్ట్రం ఎప్పుడు విడిపోతే అప్పుడు సీఎం కావాలి అనుకునేవాడు కెసిఆర్ తెలంగాణ విభజనతరువాతప్రజలుఎట్లాజీవిస్తున్నారని ప్రజలని ఎప్పుడైనా కెసిఆర్ అడిగారానిజాన్ని అబద్దాలుగా ఎట్లా మరల్చి ప్రజల కి ఎట్లా చెప్పాలో కెసిఆర్ కి తెలుసు కెసిఆర్ సీఎం గా ఉన్నప్పుడు ప్రజలు గుర్తులేరు ప్రతిపక్షంలోకి వచ్చాక ప్రజలు గుర్తొచ్చారా కెసిఆర్ కుటుంబానికి ప్రజలు పొలిటికల్ పవర్ కట్ చేసారుగత్యంతరం లేక కెసిఆర్ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రచారం చేస్తున్నారు.పది సంవత్సరాల పాలనలో కెసిఆర్ ఎప్పుడైన సెక్రటేరియట్లో ప్రజలకి అందుబాటులో ఉన్నారాపది సంవత్సరాలు కెసిఆర్ సీఎంగా ఉన్నపుడు ట్విట్టర్ లేదు ప్రతిపక్షంలోకి వచ్చాక ట్విట్టర్ వచ్చిందా కెసిఆర్ తెలంగాణ లో కాంగ్రెస్ 14 పార్లమెంట్ సీట్లు వస్తే రాహుల్ గాంధీ ప్రధాని అవుతారు అని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మెట్టు సాయి( ఫిషరీ ) మత్స్యకారా చైర్మన్ కూడా పాల్గొన్నారు.

# మూడవసారి భారత ప్రధానిగా మళ్లీ నరేంద్ర మోడీ నే

- బిజెవైఎం ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్



**కూకట్ పల్లి, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి) :** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్, 491, 496 బూత్ లలో చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి ని గెలిపిచాలని, అలాగే మూడవసారి దేశ ప్రధానిగా నరేంద్ర మోడీకి ఓటు ద్వారా మద్దతునివ్వాలని ఓటర్లను కోరుతూ బూత్ కమిటీ సభ్యులతో కలిసి బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ మూడవసారి ప్రధానమంత్రి అవుతున్నారని అన్నారు. అలాగే చేవెళ్ల పార్లమెంటు బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి కూడా ఘన విజయం సాధించడం ఖాయమని అన్నారు. అందుకోసం యువత పెద్ద ఎత్తున భారతీయ జనతా పార్టీకి మద్దతుగా నిలబడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రమేష్, నరసింహరాజు, అన్నపూర్ణ, వెంకటేష్, మహేష్, రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలను తిప్పికొట్టండి

- రెండు పార్టీలు ఒక్కటై ప్రజలను వంచిస్తున్నారు
- మల్కాజిగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డి
- కూకట్‌పల్లి డివిజన్‌లో భారీ రోడ్డు షో, పార్టీ కార్యాలయం ప్రారంభం





**కూకట్‌పల్లి, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి) :** బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఎన్నికల సమయంలో తెరవెనుక లోపాయకారి ఒప్పందం చేసుకొని ప్రజలను వంచిస్తున్నాయని మల్కాజిగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం కూకట్ పల్లి 121 డివిజన్ లో భారీ రోడ్డుషో నిర్వహించి అనంతరం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మల్కాజిగిరిలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని తెలిసి బీజేపీ అభ్యర్థి ఈటెల, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ఒక్కటై కుట్రలు పన్నుతున్నారని అన్నారు. ప్రతీ ఎన్నికల సమయంలో బయటకు తిట్టుకుంటూ లోపల మాత్రం కలిసి ఉంటారని అన్నారు. ఈ రెండు పార్టీలకు ఎన్నికల్లో మల్కాజిగిరి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు. తనను గెలిపిస్తే రాష్ట్ర ప్రభుత్వ ఆరు గ్యారెంటీలతో పాటు ఇండియా కూటమితో ఏర్పడే కేంద్ర ప్రభుత్వం నుంచి పాంచ్ న్యాయ్ పథకాలను ప్రజలకు అందిస్తామని అన్నారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి భారీగా నిధులు తీసుకువచ్చి మల్కాజిగిరి ని అభివృద్ధి చేస్తానని మాట ఇచ్చారు. ఇందుకోసం కార్యకర్తలు, నాయకులు కష్టపడి పనిచేయాలని కోరారు. అంతకు ముందు రెయిన్ బో విస్టాలో ఓటర్లతో బ్రేక్ ఫాస్ట్ చేసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రంలో డీసీసీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, కూకట్ పల్లి కాంగ్రెస్ ఇంచార్జీ బండి రమేష్, వినయ్ రెడ్డి, గొట్టిముక్కుల దేశాలు, భీమావ్వ, తూము వేణు, నాగిరెడ్డి, గొట్టిముక్కుల వెంకట్, మేకల రమేష్, సత్యం శ్రీరంగం, గోవింద్ గౌడ్, వినయ్ రెడ్డి, శేరి సతీష్ రెడ్డి, కృష్ణవేణి వెంకటరావు, పుష్ప రెడ్డి, మైఖేల్, కృష్ణంరాజు, అరవింద్ రెడ్డి, మోయిజ్, రఘు, అక్బర్ లక్ష్మణ్, భాష, నాగిరెడ్డి వేణు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ మల్కాజిగిరి పార్లమెంటు అభ్యర్థిగా ఈటెల రాజేందర్ పేరును అధిష్టానం ఖరారు చేసిన రోజే ఆయన గెలుపు ఖరారైంది

– మాధవరం కాంతారావు



**బాలానగర్, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి) :** భారతీయ జనతా పార్టీ మల్కాజిగిరి పార్లమెంటు అభ్యర్థిగా ఈటెల రాజేందర్ పేరును బిజెపి అధిష్టానం ఖరారు చేసిన రోజే ఆయన గెలుపు ఖరారైందని కూకట్ పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జి మాధవరం కాంతారావు అన్నారు. ఆదివారం కూకట్ పల్లి అసెంబ్లీ పరిధిలోని ఫతేనగర్ డివిజన్ లో నిర్వహించిన రెండో విడత ఇంటింటి బిజెపి ప్రచారానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జి మాధవరం కాంతారావు హాజరైయ్యారు. ఈ సందర్భంగా డివిజన్ నందు గల పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులతో కలిసి పాదయాత్రతో ఇంటింటికీ బిజెపి మానిఫెస్టోతో పాటు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వోటరలకు వారు వివరించారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ అన్ని రంగాలకు చెందిన ప్రజలు బిజెపికే మొగ్గు చూపుతున్నారని, ఈసారి 400o పక్కాగా సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఉద్యమకారుడైన ఈటెల రాజేందర్ తమ వాడే అంటూ ఆయనకే ఎల్లప్పుడూ పూర్తి మద్దతు ఉంటుందని వోటర్లు అనడం ప్రచారంలో మరింత జోష్ పెంచిందన్నారు. దేశాభివృద్ధిలో మోది తో కలిసి మనంతా ప్రయాణం చేసి భారత్ విశ్వ గురువు స్థానంలో నిలపాలని విద్యావంతులు, మేధావులను ఈ సందర్భంగా కాంతారావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, పోలింగ్ బూత్ అధ్యక్షులు, కోఆర్డినేటర్లు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ ఇచ్చిందంటే పక్కా అమలు చేస్తుందని, కానీ మోడీ గ్యారెంటీ అంటే మరొకసారి ప్రజలను మోసం చేయడం గ్యారెంటీ

– నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్

– దేశ ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి విజయం ఖాయమన్నారు

– టీపీసీసీ అధికార ప్రతినిధి డా సత్యం శ్రీరంగం



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి) :** మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ లోని ఇందిరా నగర్, ఎన్టీఆర్ నగర్ లలో డివిజన్ అధ్యక్షులు మధు గౌడ్ ఆధ్వర్యంలో డోర్ టూ డోర్ పాదయాత్ర నిర్వహించారు. ఫతేనగర్ డివిజన్ భరత్ నగర్ లోని డా. సర్వేపల్లి రాధా కృష్ణన్ పార్క్ లో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం మరియు భరత్ నగర్ లోని వెజిటల్ మార్కెట్ లో డివిజన్ అధ్యక్షులు కుక్కల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమం మరియు బాలాజీ నగర్ డివిజన్ లోని రెయిన్ బో విస్టా అసోసియేషన్ లో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో పాల్గొని అనంతరం కూకట్ పల్లి డివిజన్ లో గొట్టిముక్కల దేశాల్, భీమ్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కర్యాలయాన్ని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్ , నియోజకవర్గ కో ఆర్డినేటర్ కోటిరెడ్డి వినయ్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ పట్నం సునీతమ్మను భారీ మెజారిటీతో గెలిపించి పార్లమెంటుకు పంపిస్తే నియోజకవర్గానికి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అత్యధికంగా నిధులను తీసుకుని వస్తారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గాన్ని తిరిగి గెలిపించి అధిష్టానం వద్ద రేవంత్ రెడ్డి ప్రతిష్టను మరింత పెరిగేలా ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, ఎంపీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని గెలిపించడం ద్వారా పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి సులభతరం అవుతుందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల కోసం కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ పట్నం సునీతమ్మను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్ గిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి కుమార్తె మనీషా రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, డివిజన్ అధ్యక్షులు మరియు సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలి

– చేవెళ్ల కాంగ్రెస్ ఇంచార్జ్ భీమ్ భరత్

– చేవెళ్లలో పహాద్ కన్స్ట్రక్షన్స్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన రంజిత్ రెడ్డి కుమారుడు ఆర్యన్ రెడ్డి చేవెళ్ల ఇంచార్జ్ భీమ్ భరత్





**చేవెళ్ల ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి):** యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ భీమ్ భరత్ అన్నారు. ఆదివారం చేవెళ్ల మండల కేంద్రంలో చేవెళ్ల నియోజకవర్గ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ చాన్ పాషా సోదరుడు మహమ్మద్ ఫరీద్ సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేసి మూడు సంవత్సరాలు హైదరాబాద్ లో కన్స్ట్రక్షన్స్ అర్కిటెక్ట్ రంగంలో రాణించి చేవెళ్లలో నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ ప్రారంభ వేడుకకు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి కుమారుడు ఆర్యన్ రెడ్డి చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భీమ్ భరత్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ.. యువత ప్రభుత్వ ఉద్యోగాల కొరకు వేచి చూడకుండా స్వయం ఉపాధి రంగాలలో రాణించాలన్నారు. పేద కుటుంబంలో పుట్టి సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన మహమ్మద్ ఫరీద్ భవిష్యత్తులో కన్స్ట్రక్షన్ రంగంలో రాణించాలని మనస్పూర్తిగా కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పొల్యూషన్ బోర్డ్ సభ్యులు చింపుల సత్యనారాయణ రెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజ ఆగి రెడ్డి, టీపీసీసీ క్యాంపెనింగ్ కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ జనార్ధన్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, మూడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాపరెడ్డి, జడ్పీటీసి మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి, మధుసూదన్ గుప్తా, చేవెళ్ల మాజీ ఉప సర్పంచ్ గంగి యాదయ్య, ఎంపీటీసీ గుండాల రాములు, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, పెంటారెడ్డి, మాజీ సర్పంచ్ ప్రభాకర్, ఫైల్ల మధుసూదన్ రెడ్డి, టేకులపల్లి శ్రీనివాస్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు సూర్యాపేట శ్రీనివాస్ గౌడ్, టీపీసీసీ మైనార్టీ సెల్ జనరల్ సెక్రెటరీ అశ్వఖ్ అలీ, వసీం, మహమ్మద్ రషీద్, మహమ్మద్ ఖాజ పాషా మహమ్మద్ నజీర్ పాషా తదితరులు పాల్గొన్నారు

# భారీ మెజార్టీతో కొండ గెలుపు ఖాయం

– చేవెళ్ల ఎంపీపీ విజయలక్ష్మి రమణారెడ్డి

– చేవెళ్లలో కొండ గెలుపు కోసం కుమ్మెర ధర్మసాగర్ గ్రామాలలో బిజెపి విస్తృత ప్రచారం





**చేవెళ్ల ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో మే 13 న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజర్టీతో గెలుపొందుతారని చేవెళ్ల ఎంపీపీ విజయలక్ష్మి రమణారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం చేవెళ్ల మండల పరిధిలోని కుమ్మెర ధర్మసాగర్ గ్రామాలలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అత్తెలి అనంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల బిజెపి నాయకులు ఇంటింటికి తిరిగి మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ బిజెపి పార్టీకే ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఎంపీపీ విజయలక్ష్మి రమణారెడ్డి మాట్లాడుతూ... చేవెళ్లలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు ఖాయమని అన్నారు. దేశం కోసం ధర్మం కోసం నమ్మిన సిద్ధాంతం కోసం దేశ అభివృద్ధి కోసం పనిచేస్తున్న ఏకైక పార్టీ బిజెపి పార్టీ అని అన్నారు. మోడీ పాలనలో దేశం ఎంతో పురోగతి సాధించింది అన్నారు. ప్రపంచ దేశాలు భారతదేశాన్ని పొగుడుతున్నరు అంటే దానికి కారణం దేశంలో మోడీ చేసిన అభివృద్ధి అని అన్నారు. దేశంలో ప్రజలు తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం మరోసారి మోడీని ప్రధానమంత్రిగా గెలిపించాలన్నారు. రాష్ట్రంలో బిజెపి పార్టీ అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తుందని చేవెళ్లలో కొండ విశ్వేశ్వర్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందుతారని అన్నారు. కొండ విశ్వేశ్వర్ రెడ్డి ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చారని చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని గుర్తు చేశారు. చేవెళ్లలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సామ మాణిక్య రెడ్డి, వెంకట్ రెడ్డి, బిజెపి నాయకులు మల్లారెడ్డి వైభవ్ రెడ్డి, అల్లాడ శ్రీనివాస్ రెడ్డి, చేగూరి ప్రవీణ్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు అశోక్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు శేఖర్ రెడ్డి, గాజుల గూడెం శ్రీనివాస్ రెడ్డి, అభిలాష్, ప్రకాష్, మీట్టు, జయసింహారెడ్డి, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్, రాజు, సందీప్, బిజెపి నాయకులు బీజేవైఎం నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మోడీ సభను విజయవంతం చేద్దాం

– రాష్ట్ర ఓబీసీ మోర్చా పూర్వాధ్యక్షులు ఆలే భాస్కర్ రాజ్



**అందోల్,ఏప్రిల్28 (ప్రజాజ్యోతి):** భారత్ ని ఆర్థికంగా సామాజికంగా సుస్థిర పరుస్తూ, దేశ అభివృద్ధిని కాంక్షిస్తూ సరిహద్దుల్లో అంతర్గత భద్రతలో రాజీ పడకుండా నిరంతరం శ్రమిస్తున్న దేశ ప్రధానమంత్రి మోడీ అని ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆలె భాస్కర్ రాజ్ అన్నారు. ఈనెల 30న అందోల్ నియోజకవర్గ పరిధిలోని అల్లాదుర్గం ఐబి చౌరస్తా వద్ద వంద ఎకరాల్లో నిర్వహిస్తున్న భారీ భహిరంగ సభకు దేశ ప్రధాని మోడీ వస్తున్నందున దేశభక్తులైన ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా తరలి వచ్చి మోడీ సభను విజయవంతం చేయాలని ఆలె భాస్కర్ పిలుపునిచ్చారు. ఆదివారం నాడు నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆలె భాస్కర్ మాట్లాడుతూ.. ప్రపంచ దేశాలు గర్వించే స్థాయిలో భారతదేశం అభివృద్ధి చెందడం ప్రతి భారతీయుడికి గర్వకారణం అన్నారు. ఈ సార్వత్రిక పార్లమెంటు ఎన్నికల్లో జహీరాబాద్ గడ్డపై కాషాయ జెండా ఎగరేయడమే లక్ష్యంగా బిజెపి కార్యకర్తలు నిరంతరం శ్రమిస్తున్నారని అన్నారు. ఈ జహీరాబాద్ పార్లమెంటు పరిధిలో మన ప్రధాని మోడీ అయ్యాక సంగారెడ్డి-నాందేడ్ జాతీయ రహదారి నిర్మాణం పూర్తి చేయడంతో పాటు నిజాంపేట్ నారాయణఖేడ్ బీదర్ రోడ్డు పనులను సైతం ప్రారంభించారన్నారు. జుక్కల్ అర్బన్ క్లస్టర్ కేంద్రాలలో వందలాది కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. నారాయణఖేడ్, ఎల్లారెడ్డి మోడల్ డిగ్రీ కళాశాల నిర్మాణం, జరాసంఘంలో కేంద్రం మంజూరు చేసిన కేంద్రీయ విద్యా సంస్థ, అన్ని మండల కేంద్రాల్లో కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, జహీరాబాదులో నీమ్జ్ పారిశ్రామిక వాడ స్థాపన వంటి అభివృద్ధి పథకాలే కాకుండా ప్రజల కోసం ఆయుష్మాన్ భారత్, రైతుల కోసం ఫసల్ బీమా, యువత కోసం ముద్ర లోన్లు, విశ్వకర్మ యోజన, గ్రామాల్లో సిసి రోడ్లు, డంపింగ్ యార్డ్లు, పల్లె ప్రకృతి వనాలు, ప్రతి ఇంట మరుగుదొడ్డి, స్వచ్ఛ జల అభియాన్ ఇలా ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన నరేంద్రమోడీ గారి నాయకత్వాన్ని ప్రతి ఒక్కరు బలపరచాలని ఆలే భాస్కర్ రాజ్ కోరారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో జహీరాబాద్ గడ్డపై కాషాయం జెండా ఎగరేయడమే లక్ష్యంగా ఈనెల 30న నిర్వహించే భారీ భహిరంగ సభలో ప్రతి ఒకరు పాల్గొని మోడీ సభను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో భాజపా సీనియర్ నాయకులు మఠం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రేణుక ఎల్లమ్మ ప్రతిష్ట



**అందోల్, ఏప్రిల్28 ( ప్రజాజ్యోతి):** అందోల్ మండలం కన్సాన్ పల్లి గ్రామంలో రేణుక ఎల్లమ్మ ప్రతిష్ట ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. వేద పండితుల మంత్రోచ్చారణ జరుగుతుండగా కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చిన గ్రామస్తులు, భక్తుల జయ జయ నాధాల మధ్య అమ్మవారి యంత్ర ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట వేడుక కన్నుల పండుగగా జరిగింది. ఈ వేడుకల్లో భాగంగా ముందుగా నిశ్చయించిన శుభముహూర్తాన ఆలయంలో మూల విగ్రహానికి యంత్ర ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా జరిపించారు. అష్టదిక్పాలక బలి, పూర్ణాహుతి వంటి కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం భక్తులకు పండితులు మహదాశీర్వచనాలు అందించారు. అనంతరం నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి దామోదర రాజనర్సింహ ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతిష్ట కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు, గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బిజెపి ఇంటింట ప్రచారం





**మొయినాబాద్ . ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి)** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి గారి గెలుపుకై మద్దతుగా ఈరోజు మొయినాబాద్ మండలంలోని అప్ప రెడ్డి గూడా, పెద్ద మంగళారం గ్రామాలలో ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మామిడి మధుసూదన్ రెడ్డి మాజీ శాసనసభ్యులు కేఎస్ రత్నం. జిల్లా సీనియర్ నాయకులు. గున్నాల గోపాల్ రెడ్డి. పట్లోళ్ల ప్రభాకర్ రెడ్డి. అప్పారెడ్డి గూడ సర్పంచ్ అప్ప రెడ్డి కూడా గ్రామ అధ్యక్షుడు సురేష్ పవర్. జిల్లా కార్యదర్శి శోభ రాజు .బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజుమల్లేష్. పడమటి మోహన్ రెడ్డి .దోమ కృష్ణ ప్రతాప్ రెడ్డి. శ్రీకాంత్. ఎల్లేష్ గౌడ్ .కే రఘు .జె వెంకటేష్ .రాజేందర్ .యువ మోర్చా నాయకులు శివప్రసాద్. వన్నాడ శివకుమార్. చాకలి రాము. ఓ బి సి మండల అధ్యక్షులు అశోక్ యాదవ్ గోపాల్ యాదవ్. తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా శనివారం మండలంలోని అండాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీల నుంచి దాదాపు 100 మంది కార్యకర్తలు భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది చేరిన వారిలో మాజీ ఎంపీటీసీ రాంరెడ్డి, సామ నారాయణరెడ్డి మల్లేష్ యాదవ్, మరియు వార్డు సభ్యులు యువకులు పెద్ద ఎత్తున ఉన్నారు.

# పత్తి కోసం సత్తి ప్రచారం

– లేచింది మహిళా లోకం.. కదిలింది భర్తల కోసం

– మున్సిపాలిటీలోని ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,వంశీచందర్ రెడ్డి సతీమణి అశ్లేష రెడ్డి

– ఆమె తోడుగా వీర్లపల్లి సతీమణి అనురాధ

– మేము సైతం అంటూ ఎంపీపీ ప్రియాంక,జడ్పిటిసి తాండ్ర విశాల,కౌన్సిలర్స్ కర్ర శ్రీ,హేమ, జయమ్మ





**కొత్తూరు ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి)** ప్రజా సమస్యలను పట్టించుకోని బిజెపి,బిఆర్ఎస్ పార్టీలకు ఓటేస్తే వృధా అవుతుందని మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చెల్లా వంశి చందర్ రెడ్డి సతీమణి అశ్లేష రెడ్డి అన్నారు. ఆదివారం కొత్తూరు మున్సిపాలిటీ లో ఆమె ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, సతీమణి అనురాధ,ఎంపీపీ ప్రియాంక,జడ్పిటిసి తాండ్ర విశాల,కౌన్సిలర్స్ కర్ర శ్రీ,హేమ, జయమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించి దేశంలో ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకు రావలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నది అని అన్నారు.బిజెపి బీఆర్ఎస్ ఒకగూటి పక్షులేనని ఆ పార్టీలకు ఓటు వేసి ఓటును వృధా చేసుకోకూడదు.కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి కి ఓటు వేసి ఇందిరమ్మ రాజ్యాన్ని దేశంలో చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఇప్పటికే ఐదింటిని అమలు చేసినట్లు రైతు రుణమాఫీ ఆగస్టు 15 లోపల అమలైతాయని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేణుగోపాల్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్ రెడ్డి, మాజీ సర్పంచులు జాండగూడెం సుదర్శన్ గౌడ్, జగన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరమోని దేవేందర్ ముదిరాజ్,కరోల్ల సురేందర్, పీర్ల గూడెం మహేష్ గౌడ్,జగన్ గౌడ్,చిలకమర్రి నరసింహ,యువ నాయకుడు చింత సాయి తేజేశ్వర్,శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వామి జాతరలో శ్రీరామ్ యూత్ ఉదారత



**అల్లాదుర్గం ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం ఎంతో ప్రసిద్ధి చెందిన బేతాళ స్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా పట్టణ శ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో జాతరకు వచ్చే వందలాది భక్తులకు రాగి జావా తో దాహార్తి తీర్చారు ఆదివారం బేతాళ స్వామి జాతరలో ప్రధాన ఘట్టమైన బండ్ల ఊరేగింపు కార్యక్రమంలో వేలాది మంది భక్తులు హాజరయ్యారు.. గ్రామంలో ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు సేవలు ముందుండే శ్రీరామ్ యూత్ జాతరలో దాహార్తి తీర్చేందుకు తమ వంతు సాయంగా చేయడం ఎంతో తృప్తినిస్తుందని శ్రీరామ్ యూత్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రవణ్ లు అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు సంతోష్, దుర్గేష్, నరేష్ కుమార్, సురేష్, రమేష్, నరసింహులు, శంకర్. సిద్ధప్ప, గోపాలకృష్ణ తదితరులున్నారు.

## బేతాళ స్వామిని దర్శించుకున్న బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి



**అల్లాదుర్గం ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. జహీరాబాద్ బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్, ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ లు ఆదివారం బేతాళ స్వామి ఉత్సవాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనిల్ కుమార్ రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు పల్లె గడ్డ నరసింహులు, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు అంజి యాదవ్, ఎంపిటిసి దశరథ్ నాయకులు సూర్యకుమార్, బలరాం రెడ్డి. అశోక్ గౌడ్, సంపత్, తదితరులు ఉన్నారు.

### బీజేపీ ప్రచారంలో పాల్గొన్న

## బీజేపీ మహిళా మోర్చ అసెంబ్లీ కన్వీనర్ జ్యోతి పండాల్



**ఝరాసంగం, ఏప్రిల్ 28( ప్రజా జ్యోతి న్యూస్ )** భారతీయ జనతా పార్టీ ఝరాసంగం మండలంలో బీజేపీ ప్రచారంలో పాల్గొన్న బీజేపీ మహిళా మోర్చ అసెంబ్లీ కన్వినూర్ జ్యోతి పండాల్. ప్రచారంలో భాగంగా నరేంద్ర మోడీ మూడోసారి ప్రధాని కావాలని ఆయన సేవలు దేశానికి ఎంతో మేలు చేస్తాయని బేటి బచావో బేటి పడావో మహిళలకు ఉజ్వల గ్యాస్ యోజన డ్వాక్రా మహిళలకు రుణాలు మహిళ లకు 33 శాతం రిజర్వేషన్ మహిళల సాధికారత కోసం ప్రథమ స్థానంలో మహిళలను ప్రోత్సహించడానికి సుకన్య సమృద్ధి యోజన ఇలా చెప్పుకుంటూ పోతే మహిళలకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను గత బిజెపి ప్రభుత్వంలో చేశామని ఇక ముందు దీనికంటే ఎక్కువగా మహిళలకు ప్రాధాన్యత ఇస్తామని బీబీ పాటిల్ ని అధిక మెజార్టీతో గెలిపియాలని బీజేపీ మహిళా మోర్చ అసెంబ్లీ కన్వీనర్ జ్యోతి పండాల్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ అనిత పాటిల్, మంజుల కౌలాస్, మహిళలు పలువురు బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## మిరుదొడ్డి మండల దళిత మోర్చా అధ్యక్షునిగా నక్క రాములు

**సిద్ధిపేట(మిరుదొడ్డి)ప్రజాజ్యోతి** :భారతీయ జనతా దళిత మోర్చా మిరుదొడ్డి మండల అధ్యక్షులుగా నక్క రాములు నియమకం అయ్యారు. సిద్దిపేట జిల్లా బిజెపి అధ్యక్షులు గంగడి మోహన్ రెడ్డి మరియు మెదక్ పార్లమెంటరీ అభ్యర్థి రఘునందన్ రావు ఆదేశాలనుసారం మిరుదొడ్డి మండల బిజెపి అధ్యక్షులు ఎలుముల దేవరాజు నియామక పత్రాన్ని అందజేశారు. దళిత మోర్చా అధ్యక్షులు నక్క రాములు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మిరుదొడ్డి మండల దళిత మోర్చా అధ్యక్షులుగా నియమించినందుకు బిజెపి నాయకులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. దళితుల హక్కులకై పోరాటం చేస్తూ దళితుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పైన పోరాటం చేస్తూ దళితులకు న్యాయం చేసే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దళిత నాయకులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

### – హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకట్



**హుస్నాబాద్, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి):** బిఆర్ఎస్ కరీంనగర్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ఆదివారం పట్టణంలోని 5వ వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకట్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అయిలేని అనిత శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ లు పేరుక భాగ్యరెడ్డి, వాల సుప్రజా నవీన్ రావు, సమన్వయ కమిటీ కన్వీనర్ గోవింద రవి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎండి అన్వర్, మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న, కో ఆప్షన్ సభ్యులు అయిలేని శంకర్ రెడ్డి, ఎండి ఆయూబ్, నాయకులు సుద్దాల చంద్రయ్య, బొలిశెట్టి సుధాకర్, డాక్టర్ కొంకటి రవి, అయిలేని మల్లికార్జున్ రెడ్డి, ఇందిరాల సారయ్య, పూదరి రవీందర్ గౌడ్, వాల నవీన్ రావు, భాష వేణి రాజయ్య, గంధే చిరంజీవి, మేకల వికాస్ యాదవ్, రాజేష్, కూతాటి విజయభాస్కర్, గడ్డం సదానందం, మారుపాక మల్లేశం, భూపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబ సభ్యులకు మిత్ర బృందం ఆర్థిక సహాయం



**హుస్నాబాద్, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణంలోని జ్యోతి నగర్ లో నివాసం ఉంటున్న ములుగూరి సురేష్ కుమార్ ఇటీవలే వడదెబ్బతో మృతిచెందారు. మృతుడి కుటుంబానికి అండగా ఉండాలనే లక్ష్యంతో చేయూత చారిటబుల్ ట్రస్ట్ సహాయంతో 2002-03 ఎస్ఎస్ సి మిత్రబృందం లక్ష 13 వేల 871 రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా పంతం నవీన్ కుమార్ మాట్లాడుతూ బొద్దుల శేషు కుమార్ 25వేలు, కౌన్సిలర్ గోవింద రవి 5వేలు, వెహికల్ ఇన్స్పెక్టర్ మార్గం రవి 5వేల తోపాటు ఆర్థిక సహాయం అందించిన మిత్రులందరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఇందులో లక్ష రూపాయలు మ్యూచువల్ ఫండ్ ఫిక్స్ డిపాజిట్ గా మిగిలిన 13 వేల 871 రూపాయలను నగదు రూపంలో మృతుడి కుటుంబ సభ్యులకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిత్రులు ఏమి రెడ్డి శ్రీనిస్ రెడ్డి, ప్రశాంత్, వెంకటేష్, హరికృష్ణ, రమేష్, నరేష్, రాకేష్, పరశురాం, లింగమూర్తి, శివరాం, కుమార్, రమేష్, శ్రీనివాస్, సంఘు రవి, శ్రీనివాస్, వీరు నాయక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి** : సిద్దిపేట శ్రీ విజ్ఞాన భారతి విద్యాలయం 2000-2001 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం సిద్దిపేటలో జరిగింది. పాఠశాలలో విద్యాభ్యాసం ముగిసిన తర్వాత ఆయా ఉద్యోగాలలో స్థిరపడిన వారు 23 సంవత్సరాల తర్వాత మళ్లీ కలుసుకొని ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకున్నారు.ఒక బ్యాచ్ గా ఏర్పడి సమాజసేవలో తమ వంతు భాగస్వామ్యం గా ఉండాలని నిర్ణయించుకుని ఉపాధ్యాయులను కూడా కలుపుకొని కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఇన్ని సంవత్సరాల తర్వాత చిన్ననాటి మిత్రులను కలుసుకోవడం సంతోషంగా ఉందని అందరూ ఆనందం వ్యక్తం చేశారు. ఇకనుండి ప్రతి సంవత్సరం కార్యక్రమం ఏర్పాటు చేసుకొని కలుసుకోవాలను కుంటున్నట్లు వారు తెలిపారు.

## నేడు మర్కూక్ మండలంలో మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ పర్యటన

### – నీలం మధు ర్యాలీని విజయవంతం చేయాలి

### – మార్కుక్ మండల ముదిరాజ్ నాయకులు



**మర్కూక్ ఏప్రిల్ 28(ప్రజాజ్యోతి )** సిద్దిపేట జిల్లా మార్కుక్ మండల కేంద్రానికి ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ర్యాలీ సోమవారం నిర్వహించడం జరుగుతుంది. ఈ ర్యాలీకి మార్కుక్ మండలం ముదిరాజ్ సంఘాలు ముదిరాజ్ నాయకులు ముదిరాజ్ బిడ్డలందరూ విచ్చేసి ర్యాలీని విజయవంతం చేయాలని కోరుచున్నా%శీ%. ఇట్టి కార్యక్రమంలో పాతూరు స్థానిక తాజా మాజీ సర్పంచ్ అరుణ నర్సింలు పాతూరు ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కనకయ్య మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు నర్సింలు. కనకయ్య, లింగ సత్యనారాయణ మార్కుక్ మండల సీనియర్ నాయకులు, నిమ్మకాయల గణేష్ వంటిమామిడి మార్కెట్ మాజీ డైరెక్టర్, మన్నె శ్రీనివాస్ గజ్వేల్ కో కన్వీనర్, కాశబోయిన స్వామి, నవీన్, సంజీవ్ శేఖర్, సాయి, రాజు, నర్సింలు పాల్గొనడం జరిగింది నీలం మధు ముదిరాజ్ బిడ్డ గెలుపు లక్ష్యం గా కాంగ్రెస్ నాయకులు నిరంతరం కృషి చేయాలనీ నీలం మధు గెలుపు మెదక్ గడ్డ మీద కాంగ్రెస్ జండా కాయం అని అన్నారు.

### ఓరుగల్లుకు బయలుదేరిన

## ఉద్యమ నేత బిఆర్ఎస్ అధినేత కేసీఆర్



**వంరుక్క్ ఏప్రిల్ 28(ప్రజాజ్యోతి )**పోరుగడ్డ ఓరుగల్లు కు బయలుదేరిన గులాబి అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్. మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో తన వ్యవసాయ క్షేత్రం నుండి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులతో వరంగల్ రోడ్ షోకు బయలుదేరారు. వరంగల్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి అయిన సుధీర్ కుమార్ గెలుపు కోసమై ఉమ్మడి వరంగల్ బిఆర్ఎస్ ముఖ్య నేతల బహిరంగ రోడ్ సభ ప్రచారానికి బయలుదేరారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించనున్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రచార రథం అయినా బస్సులో ఘ-ట్కేసర్ బైపాస్,భువనగిరి బైపాస్ నుండి జనగాం స్టేషన్ గన్ పూర్ మీదగా వరంగల్ రోడ్ షోలో ప్రచారంలో పాల్గొంటారు.

# ముదిరాజ్ సంఘం సభ్యుల ఆత్మీయ సమ్మేళనం

– బారాసకే సంపూర్ణ మద్దతు

– వెంకటరామిరెడ్డి విజయానికి కృషి



ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక : కేసిఆర్ ప్రభుత్వంలో సబ్బండ వర్గాలకు న్యాయం జరిగిందని, వెంకట్రాంరెడ్డి జిల్లా ప్రజలకు సాగు, తాగు నీటిని అందించడానికి కృషి చేశారని, మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ పూర్తి కావడంలో ఆయన శ్రమ చెప్పలేనిదని రాష్ట్ర ముదిరాజ్ మహా సభ ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి అన్నారు. సిద్ధిపేట జిల్లా కొండపాక మండలం మర్పడగ గ్రామంలో ఆదివారం మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జిర్ర రాజు అధ్యక్షతన జరిగిన మండల స్థాయి ముదిరాజ్ సంఘం ప్రతినిధుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వెంకట్రాంరెడ్డి మంచి మనసున్న కష్టపడే వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకున్నడని అలాంటి వ్యక్తి మన ఎంపీ అయితే బాగుంటుందని, ఆయనను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. గజ్వేల్ నియోజక వర్గ అభివృద్ధిలో వెంకట్రామిరెడ్డి పాత్ర ఉన్నదని అందువల్ల ఆయనకు సంపూర్ణ మద్దతు తెలపాలన్నారు. మెదక్ ఎంపీ గా విజయం సాధించిన తర్వాత 100 కోట్లతో పివిఆర్ ట్రస్ట్ ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు విద్య కోసం వెంకట్రాంరెడ్డి సహాయం చేస్తారని, నియోజకవర్గానికి ఒక ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసి ఒక రూపాయికే ఆ ఫంక్షన్ హాల్లో పేద కుటుంబాలకు పెళ్లిళ్లు చేసుకోవడానికి అందుబాటులోకి తీసుకొస్తారని హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. కార్యక్రమంలో నీలా వెంకటేష్, సున్నం భాస్కర్, స్వామి, రాజు, శ్రీనివాస్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మహంకాళి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం





మిరుదొడ్డి ప్రజాజ్యోతి : శ్రీ మహంకాళి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కన్నుల పండుగ కొనసాగింది. విగ్రహ ప్రతిష్ట లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో నూతన ఆలయం వద్ద ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామంలో శ్రీ మహంకాళి ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు. వేద పండితుల మంత్రోత్సవముల మధ్య అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించారు. ప్రతిష్ట మహోత్సవంలో పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారి నామస్మరణ చేశారు. ఈ సందర్భంగా పురోహితుడు జయరాం శర్మ మాట్లాడుతూ, గ్రామంలో నూతనంగా శ్రీ మహంకాళి విగ్రహ ప్రతిష్ట చేయడం శుభ పరిణామం అన్నారు. గ్రామంలో అమ్మవారికి నిత్య పూజలు నిర్వహించడం ద్వారా గ్రామస్తుల తో పాటు పరిసర ప్రాంత గ్రామాల ప్రజలు సుభిక్షంగా ఉంటారన్నారు. విగ్రహ ప్రతిష్ట అనంతరం అమ్మవారికి మహిళలు ఓడి బియ్యం సమర్పించారు. అనంతరం శ్రీ మహంకాళి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం తో పాటు తీర్థప్రసాద వితరణ చేశారు.

# సీతారాముల కళ్యాణానికి గోటి తలంబ్రాలు

– భగవంతుని సేవకు మించిన భాగ్యం లేదు

– సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు



రాయపోల్ ఏప్రిల్ 28 ప్రజాజ్యోతి మొదటి సారిగా గోటి తలంబ్రాలు సీతారాముల, పార్వతిపరమేశ్వరుల కళ్యాణానికి అందిస్తుంది గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ. ఆదివారం నాడు కృష్ణాలయంలోని గోటి తలంబ్రాల కార్యక్రమం నిర్వహించారు సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ భద్రాచల సీతారాములకు గోటి తలంబ్రాలు మాత్రమే ఉపయోగిస్తారు. అదే విధంగా గజ్వేల్ లో జరిగే కళ్యాణానికి కూడా గోటి తలంబ్రాలు ఉపయోగించాలనే దృఢ సంకల్పంతో వేలాది భక్తులచే గోటి తలంబ్రాలను రామనామ స్మరణ చేపిస్తూ తయారు చేపిస్తున్నానన్నాడు. ఈ కార్యక్రమంలో కృష్ణాలయం అధ్యక్షులు యెలగందుల రాంచంద్రం, ఉప్పల వెంకటేశం, అత్తెల్లి లక్ష్మయ్య, దార రాంచంద్రం, భక్తబృందం పాల్గొన్నారు.



# కార్మిక వ్యతిరేక బీజేపీని ఓడించండి

– సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు కార్మిక వర్గానికి పిలుపు

సిద్దిపేట అర్బన్ ప్రజాజ్యోతి :- ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కార్మిక వ్యతిరేక, కార్పొరేట్, మతోన్మాద బిజెపిని ఓడించాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఆదివారం రోజున సిఐటియు సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో 2024 పార్లమెంట్ ఎన్నికలు – కార్మిక వర్గ కర్తవ్యం అనే అంశంపై జిల్లా సెమినార్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఎం పద్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు మాట్లాడుతూ... కార్మిక వర్గాన్ని దేశ ప్రజానీకాన్ని 10 సంవత్సరాల కాలం మోసగించింది ఎన్నికలవేళ మూడోసారి అధికారాన్ని చేజిక్కించేందుకు జిమ్మిక్కులు చేస్తున్నది. కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను నిర్లక్ష్యం చేసింది నిత్యవసర ధరలు ద్రవ్యల్ బలం నిరుద్యోగం అంటే అతి కీలక సమస్యలను తీవ్ర నిర్లక్ష్యం చేసినది. కార్మికుల ఆర్థిక సమస్యలతో పాటు ప్రజాస్వామ్యం ఫెడరల్ స్ఫూర్తి రాజ్యాంగ హక్కులు లౌకిక తత్వం సామాజిక న్యాయం వంటి కీలక అంశాలపై దాడి చేసింది. దేశ ఆర్థిక సార్వభౌమత్వం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కార్మిక వర్గం తమ కోర్టును బాధ్యతతోను విచక్షణతో వినియోగించుకోవాలని సిఐటియు కోరుతున్నది.లి కనీస వేతనం 26,000 చెల్లిస్తే తప్ప సగటు కార్మికుడు బతకలేని పరిస్థితి ఉంది. కానీ బిజెపి ఫోర్ లెవెల్ మినిమం రోజుకు 178 రూపాయలు ఇవ్వాలని నిర్ణయం చేసినది. పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం 29 కార్మిక చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చింది. ఈ కోడ్ల వల్ల కార్మికులు సంఘాలు పెట్టుకునే హక్కు కోల్పోయారు. సమ్మె హక్కు కాల రాయబడింది. 8 గంటల పని విధానం రద్దుచేసి 12 గంటలకు నిర్ణయించింది. కోట్లాది అసంఘటిత రంగ కార్మికులకు వర్తించే ఈ పిఎస్, పెన్షన్ నెలకు పదివేలు పెంచడానికి బిజెపికి మనసొప్పడం లేదు. ప్రభుత్వ ఉద్యోగులకు కొత్త పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరించడానికి అంగీకరించడం లేదు. స్కీం వర్కను కార్మికులుగా గుర్తించడం లేదు. 2022 విద్యుత్ సవరణ చట్టాన్ని తెచ్చి ప్రభుత్వం తన బాధ్యత నుండి తప్పుకొని కార్పొరేట్ విద్యుత్ కంపెనీలకు వేల కోట్ల లాభాలు కట్టబెట్టేందుకు తెగబడినది.దీని ప్రభావం రైతంగంపై తీవ్రంగా పడనున్నది. వినియోగదారులు ఇప్పుడు చెల్లిస్తున్న యూనిట్ ధర కంటే అనేక రెట్లు కరెంట్ బిల్లులు చెల్లించాల్సి వస్తుంది. ఎంవియాక్ట్ 2019 చట్ట సవరణ ద్వారా దేశంలోని సుమారు 16 కోట్ల మంది రవాణా రంగ కార్మికులకు ఉపాధిని దెబ్బతీసినది.వివిధ ప్రమాదాలకు రవాణా రంగ కార్మికులను బాధ్యులుగా చేసి పది లక్షల పెనాల్టీ, రెండేళ్ల జైలు శిక్షలకు గురిచేసి హిట్ అండ్ రన్ చట్టాన్ని తెచ్చింది. గత పది ఏళ్లలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల వాటాల విక్రయం ద్వారా సుమారు నాలుగు కోట్ల 90 లక్షల ఆదాయాన్ని సమకూర్చే పేరుతో ప్రభుత్వ రంగాన్ని బలహీనపరిచింది. ప్రభుత్వ రంగ బ్యాంకులను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ సంస్థలు పెట్టుబడిదారులు బ్యాంకులకు చెల్లించాల్సిన రెండు కోట్ల 14 లక్షల బకాయిలను మాఫీ చేసింది. జాతీయ బీమా సంస్థ ఎల్ఐసి వాటలను ఐపీఓలు పేరుతో అమ్మేందుకు తెగబడింది.ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాల హామీ ఇచ్చి మోసగించింది నల్లధనం తీసుకొచ్చి జన్ ధన్ ఖాతాలో 15 లక్షలు వేస్తామని మోసగించింది నిరుద్యోగం గత 50 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరింది శ్రామికుల నిజ వేతనాలు 20% తగ్గిపోయాయి. డిమానిటైజేషన్ ద్వారా 15 కోట్ల మంది రోజువారి కూలీలు ఉద్యోగాలు కోల్పోయారు. ఎల్పిజి సిలిండర్ 2014లో రూ .410 నుండి ఫిబ్రవరి 2024 లో రూ.912 కు పెరిగినది. నిరుద్యోగ రేటు 2014లో 5.44 శాతం నుండి 2024 8.7 శాతానికి పెరిగింది. 2014 నుండి 2022 మధ్య 1,00,474 మంది రైతులు అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకున్నారు.కార్మికులు 235,779 మంది రోజువారి కూలీ కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారు. అన్నారు ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి కాములు గోపాలస్వామి జిల్లా ఉపాధ్యక్షుడు కాట మధు జిల్లా కోశాధికారి జి.భాస్కర్ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ జిల్లా నాయకులు ఎల్లయ్య లక్ష్మి పాల్గొన్నారు.

# రఘునందన్ రావును భారీ మెజార్టీతో గెలిపిస్తాం

– బిజెపి నాయకులు మండల పార్టీ అధ్యక్షులు ఇంటిట ప్రచారంలో పాల్గొన్న రాజాగారి రాజా గౌడ్

– రాయపోల్ బిజెపి మండల అధ్యక్షులు రాజాగారి రాజా గౌడ్



రాయపోల్ ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి మెదక్ ఎంపీ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావును భారీ మెజార్టీతో గెలిపిస్తామని రాయపోల్ బిజెపి మండల అధ్యక్షులు రాజాగారి రాజా గౌడ్ అన్నారు. ఆదివారం రాయపోల్ మండలంలోని లింగారెడ్డి పల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం మొత్తం బిజెపి పార్టీకి పట్టం కడుతున్నారని మూడోసారి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కావడం ఖాయం అన్నారు. మెదక్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే రఘునందన్ రావు నువ్వు గెలిపించాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు పదవుల కోసం బీఆర్ఎస్, బీఎస్పీ, కాంగ్రెస్ పార్టీలు మారడం జరిగిందని బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి జిల్లా కలెక్టర్ గా ఉండి మల్లన్న సాగర్ కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టుల నిర్మాణంలో రైతులను అరిగోసలు పెట్టి అక్రమంగా భూములు లాక్కొని నట్టేట ముంచిన ఘనత వెంకటరామిరెడ్డి అన్నారు. అలాంటి అభ్యర్థులకు ఓటు వేసి ఎంపీగా గెలిపిస్తే మెదక్ నియోజకవర్గాన్ని తాకట్టు పెడతారని మండిపడ్డారు. రఘునందన్ రావు కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించి నరేంద్ర మోడీకి బహుమతిగా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజిరడ్డి , రామ్ సాగర్ ఉపసర్పంచ్ రాజిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు నరేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శులు నీల స్వామి, కృష్ణ గౌడ్, ఓబీసీ మండలాధ్యక్షులు స్వామి, నాయకులు కృష్ణ, సత్యపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మాజీ సర్పంచ్ చరణ్ రెడ్డి తన అనుచర వర్గంతో కాంగ్రెస్‌లో చేరిక



కామారెడ్డి జిల్లా తాడువాయి ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి):- తాడ్వాయి మండలం సోమవారం గ్రామ మాజీ సర్పంచ్ చరణ్ రెడ్డి తన అనుచర వర్గంతో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ ఆధ్వర్యంలో చేరడం జరిగింది. చరణ్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే మదన్మోహన్ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి, పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. పార్లమెంటు ఎన్నికల్లో జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎంపీ సురేష్ శంకర్ ను భారీ మెజారిటీతో గెలిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి, ఎంపీపీ కౌడి రవి,జలంధర్ రెడ్డి, సోమవారం గ్రామ ఉప సర్పంచ్ అశోక్, రమేష్, దయాకర్, భాస్కర్, సంజీవులు, పాల్గొన్నారు.

# మేడేను జయప్రదం చేయండి

– సిఐటియు జిల్లా నాయకులు




జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి ఏప్రిల్ 28 ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే కార్యక్రమం విజయవంతం చేయాలని నియోజకవర్గ కార్మికులకు సిఐటియు జిల్లా నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గంలోని ఒకటవ తేదీన జరిగే జుక్కల్ నియోజకవర్గం లోని. 8 మండల కేంద్రాలలో మేడే కార్యక్రమం లో. సిఐటియు అనుబంధ సంఘాల కార్మిక సంఘం సభ్యులందరూ గ్రామపంచాయతీ కార్మికులు, ప్రభుత్వ పాఠశాలల, మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులు, అంగన్వాడీ టీచర్ అండ్ హెల్పర్,ఆశ కార్యకర్తలు. భవన నిర్మాణ కార్మికులు. ఆల్ హమాలి రంగాల కార్మికులు. ఆటో యూనియన్ కార్మికులు. బీడీ కార్మికులు. ప్రతి ఒక్కరు మే 1న నిర్వహించే మేడే ఉత్సవ కార్యక్రమంలో పాల్గొనాలని సిఐటియు. జిల్లా కమిటీ సభ్యులు సురేష్ జూకల్ నియోజకవర్గం లోని కార్మిక సోదరులందరికీ విజ్ఞప్తి చేశారు. 1886లో. అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులకు 18 గంటల పని విధానాన్ని వ్యతిరేకంగా. 8 గంటల పని విధానం కావాలని కార్మికులు సమ్మె చేస్తే యజమాన్యం పోలీసులతో జరిపిన దాడిలో అమరులైన తమ రక్తాన్ని చిందించి పోరాడి కార్మికులు తమ హక్కులను సాధించుకున్నారని. అప్పటినుండి నేటి వరకు ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో ఉన్న కార్మికులు మే 1వ తేదీ నాడు మే డే ఉత్సవాలు జరుపుకుంటున్నారని సురేష్ అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి కార్మిక వర్గంపై అనేక రకాల భారము మోపుతూ కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చిందని అన్నారు. కార్మికులకు పని గంటలు పెంచి సంఘం పెట్టుకొని హక్కులను కాల రాస్తుందని అన్నారు. కార్మిక. ప్రజా. రైతు. వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న బిజెపి పార్టీని ఓడించాలనికార్మిక.ప్రజా.రైతులకు సిఐటియు జిల్లా నాయకులు విజ్ఞప్తి చేశారు

## గాంధారి వంతెన సమీపంలో గుర్తు తెలియని శవం లభ్యం

గాంధారి మండలం ,(ప్రజా జ్యోతి) ఏప్రిల్ 28 మండల కేంద్రంలో గల వంతెన సమీపంలో పాడుబడ్డ బాయిలో గుర్తుతెలియని మహిళ మృతదేహం ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు చంపివేసి గొనె సంచిలో కట్టి పైన ప్లాస్టిక్ సంచిలో కట్టి బాయిలో పడేసినట్టు తెలుస్తుంది. మహిళా శవం కుళ్ళిన స్థితిలో ఉండి గులాబీ రంగు చీర జాకెట్ తో ఉండి ఉన్నది. ఇట్టి మహిళ ఇటీవల మిస్ అయిన గాంధారి కి చెందిన బుర్రి కీర్తన(19) గా అనుమానం కలదు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి పంపించినట్టు సబ్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు తెలిపారు.



## ఇంఫాక్ట్ ఫౌండేషన్ ద్వారా శిక్షణను పూర్తి చేసుకున్న మంజ పెంటయ్య



గాంధారి మండలం (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 28 కరీంనగర్ 143 బ్యాచ్ శిక్షణలో నెల రోజులు ఉదయం మరియు సాయంత్రం రెండు గంటల జూమ్ మీటింగ్ ద్వారా కమ్యూనికేషన్ నైపుణ్యాల గురించి ట్రైనింగ్ తీసుకుని రెండు రోజులు ఇంపాక్ట్ ట్రైనింగ్ సెంటర్లో ట్రైనింగ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకట్రావు ఆధ్వర్యంలో శిక్షణను తీసుకొని గుర్తింపు పత్రాన్ని పొందడం జరిగింది. ఈ శిక్షణ పూర్తి చేసిన వారందరూ వివిధ సంస్థలలో ప్రేరణ తరగతులు నిర్వహించడానికి వారి అభివృద్ధికి తోడ్పడడానికి ట్రైనర్స్ పాటుపడతారని వారు తెలిపారు. ఈ ట్రైనింగ్ని విద్యావంతులందరూ తీసుకోవాలని కోరారు. ఈ ట్రైనింగ్ లో భాగంగా బోండ్ల రాజేందర్, పిన్నం రవి, తిరుపతి మరియు ఆవుల సుధాకర్ నైతిక విలువలను నేర్పించారని ట్రైనర్లు పెంటయ్య, పోచావ్వ, శ్రీజ మరియు తదితరులు తెలిపారు.

# బిజెపికే తమ ఓట్లు

– తీర్మానం చేసిన సదాశివనగర్ మండల కేంద్ర ముదిరాజులు

– కృతజ్ఞతలు తెలిపిన బిబి పాటిల్ తనయుడు అభిషేక్ పాటిల్



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 28. జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం లోని కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలానికి చెందిన ముదిరాజులు తమ కులానికి చెందిన ఓట్లన్నీ బిజెపి పార్టీకే వేస్తామని తీర్మానం చేసినట్లు ఆదివారం జహీరాబాద్ తాజా మాజీ ఎంపీ, బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ తనయుడు అభిషేక్ పాటిల్ కు తెలిపారు. ఈ సందర్భంగా అభిషేక్ పాటిల్ మాట్లాడుతూ తన తండ్రి సేవలను గుర్తించుకొని తన తండ్రి సేవలను గుర్తించుకొని తిరిగి తన తండ్రిని ఎంపీగా గెలిపిస్తామని తమ ఓట్లన్నీ బిజెపి పార్టీకి వేస్తామని చెప్పిన ముదిరాజ్ కులస్తులకు అందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు. తన తండ్రి రాజకీయంలో ఎదుగుతున్న తీరును చూసి ఎదగలేక కొందరు ఏమి మాట్లాడాలో తెలియక అబండాలు వేస్తున్నారన్నారు. జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గానికి కేంద్రీయ విద్యాలయాన్ని తీసుకురా వచ్చారన్నారు. రోడ్లు విస్తరించారని అవి బీబీ పాటిల్ చేశారని చెప్పకుండా ప్రతిపక్షాలు వక్రీకరిస్తూ మాట్లాడుతున్నారని, బీబీ పాటిల్ గత పది సంవత్సరాలుగా ఎంత అభివృద్ధి చేశారో అన్నిటికీ తమ వద్ద ఆధారాలు ఉన్నాయన్నారు. అనంతరం మాజీ సెన్సార్ బోర్డు మెంబర్ రామకృష్ణ గుప్తా మాట్లాడుతూ మోడీకి మనం ఇప్పుడు వేసే ఓటు కృతజ్ఞత ఓటు అన్నారు. ఆయన దేశ ప్రజల కల అయినటువంటి రామా మందిర నిర్మాణాన్ని 25 మంది లాయర్లతో సుప్రీంకోర్టులో కేసును గెలిచి రామ మందిర నిర్మాణాన్ని చేపట్టారని అందుగాను మోడీకి ఇప్పుడు వేసే ఓటు కృతజ్ఞత ఓటుగా వేద్దామన్నారు. సదాశివ నగర్ ముదిరాజుల కుల సంఘాన్ని ఆదర్శంగా తీసుకొని మరిన్ని కుల సంఘాలు బిజెపికి ఓట్లు వేస్తామని దేశాభివృద్ధికి పాటుపడాలన్నారు. అయోధ్య నిర్మాణం మన దేశ ప్రజలకు కలగానే ఉండేదని మోడీ వచ్చి ఆ కలను నిజం చేశారన్నారు. భారతదేశం నేడు ఆర్థికంగా ఐదవ స్థానంలో ఉందని ఇదేవిధంగా నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా మరొకసారి ఎన్నికైతే భారతదేశం ఆర్థికంగా బలపడుతుందన్నారు. కరోనా సమయంలో బీబీ పాటిల్ ఎంతోమంది పేదలను, బాటసారులను ఆదుకున్నారన్నారు. కరోనా సమయంలో కొందరికి వ్యక్తిగతంగా సైతం ఆస్పత్రులకు ఆర్థిక సహాయం అందించారన్నారు. నరేంద్ర మోడీని ముచ్చటగా మూడోసారి ప్రధానిగా చూడాలని ప్రతి ఒక్కరం ఆ దిశగా కృషి చేయాలన్నారు. అమెరికా పార్లమెంటులో మాట్లాడిన భారత ప్రధాని ఒకే ఒకరు మోడీ అన్నారు. ప్రపంచమే మోడీని గుర్తిస్తుంది అలాంటి మోడీని దేశ ప్రజలు గుర్తించాలనీ, ఈ తీర్మానాలు కేవలం కొన్ని గ్రామాలకే పరిమితం కాకుండా అన్ని గ్రామాలలో ఈ తీర్మానాలు చేసి బిజెపి విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ, ఒక్కొక్క ఓటు కోట్ల ఓట్లు కావాలి అన్నారు. జయ రాబాద్ పార్లమెంటు స్థానం నుండి బిజెపి పార్టీ పువ్వు గుర్తుపై ఓట్లు వేసి బీబీ పార్టీలను అత్యధిక మెజారిటీతో గెలిపించే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కులస్తులు, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జహీరాబాద్ స్పెషల్ పోలీస్ రాజేష్ మీనాను మర్యాదపూర్వం కలిసిన కలెక్టర్



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 28. ఆదివారం జిల్లాకు వచ్చిన జహీరాబాద్ పార్లమెంటు నియోజక వర్గ పోలీసు పరిశీలకులు రాజేష్ మీనా ను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికల ప్రక్రియ ఏర్పాట్లు,అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ లు, జిల్లా సరిహద్దు చెక్ పోస్టుల వద్ద విస్తృత వాహన తనకీలు ,ఎఫ్.ఎస్.టి, ఎస్ఎస్ టి బృందాల ద్వారా నిర్వహిస్తున్న తనఖీ ,పట్టుబడిన నగదు, పోలీసు, అబ్కారీ శాఖల ఆధ్వర్యంలో మద్యం, మత్తు పదార్థాల అక్రమ రవాణాపై దాడులు చేసి స్వాధీనం చేసుకున్న మద్యం, నమోదు చేసిన కేసుల వివరాలను వారికి వివరించారు. జిల్లాలో గుర్తించిన సమసాత్మక పోలింగ్ కేంద్రాలు, లొకేషన్ లలో తీసుకుంటున్న పోలీసు బందోబస్తు, శాంతి భద్రతలకు విఘాతం కలగ కుండా ఓటర్లు స్వేచ్ఛాయుత వాతావరణం లో ఓటు హక్కు వినియోగించుకునే విధంగా సుహృద్భావ వాతావరణం కల్పించుటకు తీసుకుంటున్న చర్యలను పరిశీలకులకు వివరించారు. జిల్లాలో గుర్తించిన సమసాత్మక పోలింగ్ కేంద్రాలు, లొకేషన్ లలో తీసుకుంటున్న పోలీసు బందోబస్తు, శాంతి భద్రతలకు విఘాతం కలగ కుండా ఓటర్లు స్వేచ్ఛాయుత వాతావరణం లో ఓటు హక్కు వినియోగించుకునే విధంగా సుహృద్భావ వాతావరణం కల్పించుటకు తీసుకుంటున్న చర్యలను పరిశీలకులకు వివరించారు.

# సమంత 'బంగారం'

స్టార్ హీరోయిన్ సమంత త్రలాల మూవింగ్ పిక్చర్స్ అనే పేరుతో ఇటీవల తన సొంత ప్రొడక్షన్ కంపెనీ పెట్టుకుంది. ఈ సంస్థలో తొలి సినిమాను ప్రకటించింది సమంత. ఇవాళ తన పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా మోషన్ పోస్టర్ రిలీజ్ చేసి సర్ ప్రైజ్ ఇచ్చింది. మా ఇంటి బంగారం పేరుతో తెరకెక్కనున్న ఈ సినిమాలో సమంత ఇల్లాలి క్యారెక్టర్ లో కనిపించనుంది. వంటగదిలో చేతిలో డబుల్ బ్యారెల్ గన్ పట్టుకుని ఉన్న సమంత స్టిల్ ను పోస్టర్ లో డిజైన్ చేశారు. బంగారం అని గుర్తు పట్టాలంటే ప్రతి వస్తువూ మెరవాల్సిన పనిలేదు అంటూ ఈ సినిమా గురించి ఇన్ స్టాలో పోస్ట్ చేసింది సమంత. మా ఇంటి బంగారం సినిమా కాస్ట్ అండ్ క్రూ డీటెయిల్స్ మాత్రం ఆమె వెల్లడించలేదు.




## "గం..గం..గణేశా" రిలీజ్ కు రెడీ

"గం..గం..గణేశా" సినిమాను త్వరలోనే రిలీజ్ కు తీసుకొస్తున్నట్లు ప్రకటించారు హీరో ఆనంద్ దేవరకొండ. ఈ సినిమా రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేయబోతున్నట్లు ఆయన ట్వీట్ చేశారు. ఈ క్రైమ్ డ్రామా సినిమా కోసం రెండేళ్లుగా కష్టపడుతున్నామని, సినిమా మేకింగ్ లో కొన్ని ఇబ్బందులు ఎదురైనా ఇప్పుడు అంతా బాగుందని ఆయన ట్వీట్ లో పేర్కొన్నారు. ప్రేక్షకులందరికీ "గం..గం..గణేశా" సినిమా నచ్చుతుందని, ఈ సినిమాను కొత్త పద్ధతిలో దర్శకుడు తెరకెక్కించాడని ఆనంద్ దేవరకొండ తెలిపారు. ఈ సినిమా స్మాల్ ఫిల్మ్ విత్ బిగ్ హార్ట్ అని ఆయన అన్నారు. "గం..గం..గణేశా" సినిమాను హై-లైఫ్ ఎంటర్ టైన్ మెంట్ పతాకంపై కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి నిర్మిస్తున్నారు. ఉదయ్ శెట్టి ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ప్రగతి శ్రీవాస్తవ హీరోయిన్ గా నటిస్తోంది.



## 'బాక్' సినిమా సెన్సార్ పూర్తి

తమన్నా, రాశీ ఖన్నా హీరోయిన్లు గా నటించిన 'బాక్' సినిమా మే 3న విడుదలకు సిద్ధమవుతోంది. తాజాగా ఈ సినిమా సెన్సార్ పూర్తయింది. యూఏ సర్టిఫికెట్ తో 'బాక్' థియేటర్స్ లోకి రాబోతోంది. ఈ చిత్రానికి సుందర్ సి దర్శకత్వం వహించారు. తమిళంలో 'ఆరణ్మని' సిరీస్ లో వస్తున్న కొత్త మూవీ ఇది. ఈ సినిమాను అవ్నీ సినిమాక్స్ పతాకంపై ఖుష్బు సుందర్, ఏసీఎస్ అరుణ్ కుమార్ నిర్మించారు. వెన్నెల కిషోర్, శ్రీనివాసులు, ఢిల్లీ గణేష్, కోవై సరళ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎల్ఎల్ పీ తెలుగు రాష్ట్రాల్లో 'బాక్' సినిమాను విడుదల చేయనుంది.



## వర్ష బొల్లమ్మకు మరో క్రేజీ ఆఫర్

స్వాతిముత్యం, ఊరు పేరు భైరవకోన వంటి చిత్రాలతో యంగ్ హీరోయిన్ గా గుర్తింపు తెచ్చుకుంది వర్ష బొల్లమ్మ. పెద్ద బ్లాక్ బస్టర్ సినిమాలు దక్కకున్నా సర్ ప్రైజింగ్ ఆఫర్స్ మాత్రం ఆమెను వెతుక్కుంటూ వస్తున్నాయి. ఈ క్రమంలో ఓ క్రేజీ ఆఫర్ వర్ష బొల్లమ్మకు దక్కినట్లు తెలుస్తోంది. నితిన్ హీరోగా దర్శకుడు శ్రీరామ్ వేణు రూపొందిస్తున్న తమ్ముడు సినిమాలో హీరోయిన్ గా ఈమెను ఎంచుకున్నారట. ఇప్పటిదాకా ఈ సినిమాలో హీరోయిన్ గా కాంతార ఫేమ్ సప్తమి గౌడ పేరు వినిపించింది. అయితే వర్ష బొల్లమ్మనే హీరోయిన్ గా ఫైనల్ గా కన్ఫర్మ్ చేసుకున్నారట మూవీ టీమ్. తమ్ముడు సినిమాను శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ లో దిల్ రాజు నిర్మిస్తున్నారు. ప్రస్తుతం రెగ్యులర్ చిత్రీకరణలో ఉందీ సినిమా. నితిన్ అక్కగా లయ కనిపిం చనుంది. బ్రదర్ సిస్టర్ సెంటి మెంట్ తో తమ్ముడు సినిమా తెరకెక్కుతోంది.





## ఈ అందానికి అదృష్టం లేదేమో

ఫిల్మ్ ఇండస్ట్రీలో లక్ ఫ్యాక్టర్ ఎక్కువ. అదృష్టవశాత్తూ స్టార్స్ అయిన హీరోయిన్స్ చాలా మందే ఉన్నారు. ఆకట్టుకునే అందం ఉన్నా ఆ స్టార్ డమ్ దక్కించుకోలేకపోయింది హీరోయిన్ ప్రియాంక జవాల్కర్. విజయ్ దేవరకొండ హీరోగా నటించిన టాక్సీవాలా ఆమెకు సూపర్ హిట్ అందించింది. టాక్సీవాలా తర్వాత కిరణ్ అబ్బవరం సరసన నటించిన ఎస్ఆర్ కళ్యాణమండపం కూడా హిట్ అయ్యింది. ఈ సినిమాల సక్సెస్ ఇచ్చిన క్రేజ్ ప్రియాంకకు ఎందుకో వర్కవుట్ కాలేదు. ఆమెకు ఆఫర్స్ క్యూ కట్టలేదు. తిమ్మరుసు, గమనం సినిమాలు చేసింది ప్రియాంక. ఈ రెండు చిత్రాలు సో సో గా రిజల్ట్ ఇచ్చాయి. రీసెంట్ గా టిల్లు స్క్వేర్ లో చిన్న గెస్ట్ రోల్ లో కనిపించింది ప్రియాంక జవాల్కర్. పబ్ లో మోడరన్ గర్ల్ గా ఆమె చేసిన ఈ క్యారెక్టర్ హీరోయిన్ గా ఆమె ఇమేజ్ కు తగింది కాదనే విమర్శలూ వచ్చాయి. ఇప్పుడు టిల్లు స్క్వేర్ నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ అవుతున్న నేపథ్యంలో ప్రియాంక నటించిన సీన్ సోషల్ మీడియాలో ఎక్కువగా కనిపిస్తోంది.

## మరోసారి "నా సామి రంగ" కాంబో రిపీట్

నాగార్జున హీరోగా నటించిన నా సామి రంగ సినిమా ఈ సంక్రాంతికి థియేటర్స్ లోకి వచ్చింది. మలయాళ రీమేక్ గా దర్శకుడు విజయ్ బిన్ని రూపొందించారు. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్స్ బ్యానర్ లో శ్రీనివాస చిట్టూరి రూపొందించారు. అషికా రంగనాథ్ హీరోయిన్ గా నటించింది. బాక్సాఫీస్ వద్ద సక్సెస్ అందుకుంది నా సామి రంగ సినిమా. ఇప్పుడీ కాంబోలో మరో సినిమా రాబోతున్నట్లు తెలుస్తోంది. కొరియన్ సినిమా రీమేక్ గా ఈ చిత్రం ఉండనుంది. ఈ సినిమాకు నాగార్జున అంగీకారం చెప్పారని తెలుస్తోంది. ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్ జరుగుతోందని జూలై నుంచి ఈ సినిమా సెట్స్ మీదకు వెళ్లనుందని టాక్ వినిపిస్తోంది. వచ్చే సంక్రాంతికి ఈ మూవీని రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. నా సామి రంగ లాగే సంక్రాంతి సీజన్ కు ఈ మూవీని తీసుకురావాలనుకుంటున్నారు.

